www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -339 సోమవారం16 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# డ్రగ్స్ ఎఫెక్ట్

## ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు



**డ్రగ్స్ వ్యవహారంలో చిక్కుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్**

**పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని టీడీపీ హైకమాండ్ ఆదేశం**

**5 రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ నోటీసు**

**పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించారని నోటీసులో వెల్లడి**

**ఎంపీ ఇచ్చే వివరణ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టీకరణ**

### చంద్రబాబు సీరియస్...

**నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!**



**హైదరాబాద్మార్చి, 15 ప్రజావినికిడి**

మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు.

మిగతా 2లో.

## ముగ్గురు రిమాండ్

**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు**

**టీడీపీ ఎంపీ పుట్ట మహేశ్‌తో పాటు**

**ఇతరులకు స్టేషన్ బెయిల్**

**కొనసాగుతున్న విచారణ**

**తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రకంపనలు**



# మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

**అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం**

**: ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్ మార్చి, 15 ప్రజావినికిడి**


సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

మిగతా 2లో.

## 22 నుంచి యాసంగి రైతు భరోసా

**హైదరాబాద్మార్చి, 15 ప్రజావినికిడి**

రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో



మిగతా 2లో.

# మోగిన ఎన్నికల నగారా

**నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు**

**తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల -పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు**

**మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్**

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక**




**న్యూఢిల్లీ మార్చి, 15 ప్రజావినికిడి**

దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)

మిగతా 2లో.

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం



**మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి :**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్మార్చి, 15 ప్రజావినికిడి**

డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం

మిగతా 2లో.

# నేడు అమరజీవి విగ్రహావిష్కరణ

**అమరావతిలో నేడు అమరజీవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు**

**అమరావతిలో కొలువుదీరిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం**


**విగ్రహం ఏర్పాటుకు 26 టన్నుల కాంస్యం వినియోగం**

**రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం నిర్మాణం**

**విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులోనూ పాల్గొననున్న ముఖ్యమంత్రి**

అమరావతి,**మార్చి, 15 ప్రజావినికిడి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (మార్చి 16) అమరావతి, విజయవాడ నగరాల్లో రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం 11:15 గంటలకు అమరావతిలోని శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరిస్తారు.



మిగతా 2లో.

## యువత బాధ్యతతోనే ఉన్నారు..!

**'జెన్-జి' ప్రోమోలో డిప్యూటీ సీఎం పవన్**



అమరావతి, **మార్చి, 15 ప్రజావినికిడి**

): ప్రస్తుతం దేశంలోని యువత సమాజం పట్ల అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో 'జనసేనాని విత్ జెన్-జి'పేరుతో నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యవతతో ముఖాముఖి నిర్వహించారు. యువకులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. దీనికి సంబంధించిన

మిగతా 2లో.

## నేటి నుంచి అసెంబ్లీ



2లో.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు**

**పరీక్షలు రాసే విద్యార్థులు 6,40,916 మంది**

**రాష్ట్రవ్యాప్తంగా 3,415 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ ఉన్నా అనుమతి**

**హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం**

**8.45 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**

**తప్పనిసరి పరిస్థితుల్లో 10 గంటల వరకు అనుమతి**



**అమరావతి, మార్చి, 15 ప్రజావినికిడి**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు

మిగతా 2లో.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి**

పరీక్ష జరుగుతుంది. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది పరీక్షలు రాయనుండగా.. వారిలో రెగ్యులర్ విద్యార్థులు 6,22,074 మంది, ప్రైవేటు విద్యార్థులు 18,842 మంది ఉన్నారు. బాలురు 3,28,652, బాలికలు 3,12,264. రాష్ట్రవ్యాప్తంగా 3,415 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 38,958 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొంటారు. సమస్యాత్మకంగా గుర్తించిన 210 కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే 156 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవచ్చు. ఉదయం 8.45 గంటల్లోపే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పాఠశాల విద్యాశాఖ సూచిస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే 10 గంటల వరకు విద్యార్థులను అనుమతిస్తారు. 10 తర్వాత ఎవరినీ పరీక్ష హాలులోకి అనుమతించరు.

**ప్రభుత్వ పరీక్షల విభాగం సూచనలు**

విద్యార్థులు ఒరిజినల్ హాల్ టికెట్‌ను తీసుకెళ్లాలి. ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నదైనా అనుమతిస్తారు. బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు రెండు తెచ్చుకోవాలి. పెన్సిల్, ఎరేజర్, షార్ప్‌నర్, స్కేలు తీసుకెళ్లాలి.పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్ తీసుకెళ్లడం మంచిది.

మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించరు.

పుస్తకాలు, కాగితపు ముక్కలు, నోట్ పుస్తకాలు తీసుకెళ్లకూడదు.

విద్యార్థులు ఒత్తిడిని జయించి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి సూచించారు. పరీక్షలు అనేవి జీవితంలో ఒక భా గం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. 'నేను రాయగలను. చదవగలను. సాధించగలను' అనే ధీమాతో పరీక్షలు రాయాలని సూచించారు. క్లిష్టంగా ఉండే సబ్జెక్టులకు ఎక్కు వ సమయం కేటాయిస్తూ సమయపాలన పాటించాలన్నారు

# యువత బాధ్యతతోనే ఉన్నారు..!

**మొదటిపేజీ తరువాయి**

వీడియో ప్రోమోను ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇందులో యువత అడిగిన ప్రశ్నలకు పవన్ బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో డబ్బులిస్తేనే ప్రజలు ఓట్లు వేస్తారని నాయకులు నిర్ణయించారో... లేదా డబ్బులిస్తేనే ఓట్లు వేస్తామని ప్రజలు భావిస్తున్నారో.. తెలియడం లేదన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. మహారాష్ట్ర ఎంతో మంది బలమైన నాయకుల్ని అందించిందని, తాను కూడా ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని, కొన్ని కార్యక్రమాలు ప్రారంభించానని వెల్లడించారు. 'జనసేనాని విత్ జెన్-జి' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తి వీడియో త్వరలోనే విడుదల కానుంది.

# డగ్స్ పరీక్షలకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం.అలాంటి వారిని రాజకీయాలతో

సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తాననీ ఆయన హెచ్చరించారు.

# నేటి నుంచి అసెంబ్లీ

### ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ -20న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్‌మార్చి, 15 ప్రజావినికిడి**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు.

అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావుతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# 22 నుంచి యాసంగి రైతు భరోసా

**మొదటిపేజీ తరువాయి**

చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు.రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు జమ చేయనుంది. ఏప్రి ల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన రూ.2,760 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా, రైతు భరోసా నిధుల విడుదలపై నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రైతుల తరపున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని మరోసారి రుజువైందని తుమ్మల పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

# నేడు అమరజీవి విగ్రహావిష్కరణ

**మొదటిపేజీ తరువాయి**

తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన విషయం తెలిసిందే. ఆయన త్యాగానికి ప్రతీకగా 58 అడుగుల ఎత్తుతో ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో 6.80 ఎకరాల విస్తీర్ణంలో తలపెట్టిన పొట్టి శ్రీరాములు స్మృతివనం ప్రాజెక్టులో భాగంగా మొదటి దశ పనులు పూర్తయ్యాయి.

పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం ఆరు నెలల రికార్డు సమయంలో ఈ భారీ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ విగ్రహం తయారీకి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్‌ను వినియోగించారు. ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో ఇక్కడ ఒక మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వంటివి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడకు బయలుదేరి వెళతారు.

సాయంత్రం 5:40 గంటలకు విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముస్లిం మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి ఆయన ఇఫ్తార్ స్వీకరిస్తారు.

# మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,

సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హాఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు.మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలిసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు

# మోగిన ఎన్నికల నగారా

**మొదటిపేజీ తరువాయి**

జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.

అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు.

### ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.

**కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

**గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు

**మొదటిపేజీ తరువాయి**

ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు.వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

### స్పందించిన పుట్టా మహేశ్...

హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీలో తాను డ్రగ్స్ తీసుకున్నట్టు వచ్చిన



కథనాలను ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ తీవ్రంగా ఖండించారు. స్టేషన్ బెయిల్‌పై విడుదలైన కొద్ది గంటలకే ఆయన ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, కేవలం స్నేహితులతో కలిసి డిన్నర్ కోసమే అక్కడికి వెళ్లానని స్పష్టం చేశారు.

తనకు ఎలాంటి చెడు అలవాట్లు లేవని, తనపై నియోజకవర్గ ప్రజలు, పార్టీ ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని పుట్టా మహేష్ అన్నారు. మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు విచారణకు పూర్తిగా సహకరిస్తానని, త్వరలోనే అన్ని వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు.శనివారం రాత్రి మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై తెలంగాణ ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) బృందం దాడి చేసింది. ఈ ఘటనలో ఎంపీ పుట్టా మహేశ్, రోహిత్ రెడ్డి సహా 11 మందిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, అక్కడ ఉన్నవారికి నిర్వహించిన పరీక్షల్లో రోహిత్ రెడ్డి సహా ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరిలో పుట్టా మహేశ్ కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అనంతరం, పుట్టా మహేశ్ సహా ఎనిమిది మందికి నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. మరోవైపు, పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, దాడి సమయంలో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నమిత్ శర్మను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్, ఆర్మ్స్ యాక్ట్ సహా పలు సెక్షన్ల కింద మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముగ్గురు రిమాండ్

-మొయినాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో పోలీసులు ఆదివారం ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, అతని సోదరుడు రితేష్‌రెడ్డి, మరో వ్యక్తి నితేష్ శర్మ ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన టీడీపీ ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్‌తోపాటు మిగతా వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. ఈగల్ టీమ్ ఎస్పీ, చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, మొయినాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో శనివారం రాత్రి డ్రగ్స్ పార్టీ నిర్వహించారు.

ఈ పార్టీకి రోహిత్‌రెడ్డి, ఏపీ ఎంపీ మహేష్ కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సోదరుడు రితేష్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డి, రవేష్, శ్రావణ్‌కుమార్, విజయకృష్ణ, సిరివేరి శరత్‌కుమార్, ప్రియాంకరెడ్డి హాజరయ్యారు. డ్రగ్స్ తీసుకుంటున్నారన్న పక్కా సమాచారం అందుకున్న ఎస్ఓటీ, ఈగల్ టీమ్ ఫాంహౌస్‌లో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 10 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నట్టు గుర్తించారు. ముఖ్యంగా డ్రైవర్ సిల్వరి శరత్‌కు మార్ వద్ద నుంచి 0.26 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన ఓ అడ్వకేట్ ఈ డ్రగ్స్ తీసుకువచ్చారు. అతడే పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే పార్టీలో భారీగా విదేశీ మద్యం వినియోగించినట్టు పోలీసులు గుర్తించారు.

తనిఖీల్లో మొత్తం 48 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల బాటిళ్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి వీటిని వినియోగించినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇదిలా ఉంటే నిందితులను అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్‌కు రాత్రి నెగటివ్ రాగా.. ఆదివారం నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది.

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపాటు మరో ఇద్దరిని ముందుగా శంషాబాద్ రూరల్ పీఎస్‌కు తరలించారు. అనంతరం కోర్టులో హాజరపరిచేందుకు తీసుకెళ్లారు. వీరిని జడ్జి ఎదుట హాజరుపరచగా.. వీరికి రిమాండ్ విధించారు. ఈ కేసులో ఉన్న ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్‌తోపాటు ఇతరులకు నోటీసులు ఇచ్చి వదిలేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

### పోలీసులపై కాల్పులు

ఈ ఘటనలో పోలీసులపై కాల్పుల ఘటన కలకలం రేపింది. పోలీసులు ఫాంహౌస్ వద్దకు వెళ్లిన సమయంలో పార్టీలో పాల్గొన్న ఓ వ్యక్తి గాల్లోకి కాల్పులు జరిపాడు. ఆ తుపాకీ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తమ్ముడిదిగా పోలీసులు గుర్తించారు. జర్మనీకి చెందిన 32వ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు.

### డ్రగ్స్ సరఫరాపై ఆరా..

ఈ కేసులో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారు, మరెవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీ నిర్వహణ, తుపాకీ వినియోగం, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలన్నింటినీ పోలీసులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

### రాజకీయ ప్రకంపనలు

ఈ డ్రగ్స్ కేసు రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫాంహౌస్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేది కావడం, ఈ పార్టీలో టీడీపీ ఎంపీ, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పాల్గొనడంతో రాజకీయ కోణం అలుముకుంది. ఈ కేసుపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. దీనికి బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధం కావాలని అన్నారు. దీనికి కేటీఆర్ కూడా స్పందించారు.

ఈ కేసులో ఎంతటివారున్నా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధమని ప్రకటించారు. అయితే ఈ కేసులో తన పేరు ప్రస్తావించే ప్రయత్నం చేయొద్దని, అలా చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ మధ్య వార్ నడుస్తోంది. టీడీపీ ఎంపీని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసు రాజకీయంగా ఇంకెన్నీ మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం16 మార్చి 2026

# పాలెం రాజ్యలక్ష్మి జయంతి వేడుకలు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** పాలెం రాజ్యలక్ష్మి జయంతి సందర్భంగా భువనగిరి ఏరియా హాస్పిటల్ లో వారి పేరు మీద బ్రెడ్స్ పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని వారి భర్త పాలెం రామకృష్ణారావు వారి కూతురు గంగు భార్గవి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు,ఆకవరం రమేష్, దానం రామేశ్వరావు,కుంట ముక్కలభాస్కర్ రావు,ఇందుప్రియల మధుసూదన్, వారి ఆప్త మిత్రుడు గోరే పాష పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెంలో ఆదివారం నాడు హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళన ఉత్సవ సమితి సభ్యులు 25 కాలనీల సమ్మేళనంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు.వేద పండితుల మంత్రోచ్చారణలచే స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అచ్చంపేట నుంచి వచ్చిన భజన బృందం చే భజనలతో ప్రాంగణం మొత్తం భక్తి పరవశం సంతరించుకుంది. అనంతరం భక్తులకు కంచర్ల సత్యనారాయణ రెడ్డి(చింటూ) ఐదువేళ్ళ మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికి కలిగి సుఖసంతోషాలతో ఉండాలని వారు భగవంతుని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామిజి,దుర్గ నందపురి స్వామీజీ,దివ్య శ్రీ రమణ చక్రవర్తి పాల్గొన్నారు.

# పాల కంపెనీ వ్యర్థాలను ఆపాలి





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బాటసింగారం పరిధిలో గల ఆర్వీఎస్ (ముకుంద) పాల డైరీ కంపెనీ వ్యర్థాలను తమ స్థలంలోకి వదులుతున్నారని లాండ్ ఓనర్ షాలెం కాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో అనేక సార్లు కంపెనీ దృష్టికి తీసుకవచ్చిన ఫలితం లేకుండా పోయిందని నేడు మీడియా ముందుకు రావడం జరిగిందని లాండ్ ఓనర్స్ అన్నారు.ఈ కంపెనీ వ్యర్థాల వల్ల కాలనీ ప్రజలకు చర్మ వ్యాదులు,గ్రౌండ్ వాటర్ మొత్తం కలుషితమవుతుందని,పాడి పశువులు చనిపోయాయని చెట్లు చనిపోవడం జరుగుతుందన్నారు.వెంటనే కంపెనీ యాజమాన్యం చొరవ తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ భరత్




**ప్రజావినికిడి ,(వాజేడు):**
99,రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది అని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ భరత్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతు మా గ్రామ పంచాయతీ సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాల్లోని వీదులను శుభ్రం చేసి తాగునీరు సక్రమంగా నడిచే విధంగా చూస్తూ గ్రామ సమస్యల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్న సిబ్బంది ప్రజా-పాలన ప్రగతి ప్రణాళిక లో సన్మానం చెయ్యడం సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనీల్, వార్డ్ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి సమస్యపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి వినతిపత్రం అందజేత



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఆదివారం రోజు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుష్మా సాయి నగర్,హుడా సాయి నగర్,ఆటో సాయి నగర్ కాలనీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, దాదాపు ఒక నెల నుండి లో ప్లేజర్ వల్ల తీవ్ర మంచినీటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అని అన్నారు.కావున స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరిన నేపథ్యంలో సుధీర్ రెడ్డి వెంటనే స్థానిక వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కు ఫోన్ చేసి వెంటనే సిబ్బందితో కలిసి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు గుత్తా లక్ష్మారెడ్డి,రమణారెడ్డి,మహేందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,మల్లారెడ్డి,సుదర్శన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జలందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందించాలి

## ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలి. -తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్..





**ప్రజావినికిడి,(వాజేడు):**
మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చింతూరు, పెద్దగొల్లగూడెం గ్రామాలలో( హైటేక్ కంపెనీ) మొక్కజొన్న పంట వేసిన వ్యవసాయ క్షేత్రాలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది.మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో బాండు (హైటేక్ కంపెనీ )మొక్కజొన్న వ్యవసాయం సాగు చేశారని, హైటెక్ కంపెనీకి ఎకరానికి మూడు నుంచి నాలుగు టన్నుల దిగుబడి వస్తుందని,మూడు రకాల మొక్కజొన్న విత్తనాలు రైతులకు ఇచ్చి వారికి ఆశ చూపి సాగు సేపించారని, ఆచరణలో మాత్రం ఒకటి నుండి రెండు టన్నుల మధ్యలోనే దిగుబడి వచ్చినట్లు రైతులు తెలిపారని,మొక్కజొన్న దిగుబడి తగ్గిన విషయం బయటకు రాకుండా సదరు కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు రైతులను నయానో భయానో ఆశ చూపి వారిని మభ్యపెట్టారని ఆరోపించారు. మెట్టుపల్లి గోపాల్ అనే రైతు 10 ఎకరాలు (హైటెక్ కంపెనీ )మొక్కజొన్న వ్యవసాయం సాగు చేశారని,పంట ముగింపు దశకు వచ్చిన కంకిలోకి గింజలు లేకపోవడంతో సదరు రైతు కంపెనీ ఆర్గనైజర్ దృష్టికి తీసుకు వెళ్ళగా,నీకు ఇష్టం ఉంటే పంట ఇవ్వు లేకపోతే లేదు అని తెగేసి చెప్పినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పది ఎకరాల కౌలు భూమిలో మొక్కజొన్న సాగు చేసి ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే దిగుబడి రాకపోవడంతో పాటు,కంపెనీ ఆర్గనైజర్లు మొఖం చాటేయడంతో రైతు తన కష్టం,పెట్టుబడులు లక్షల్లో నష్టపోయానని, ప్రభుత్వ అధికారులు తనకు న్యాయం చేయాలని, లేకపోతే చావే నాకు దిక్కు అని ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు.వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి మొక్కజొన్న పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల మండల వ్యాప్తంగా రైతులందరిని ఐక్యం చేసి ఉదృతంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు మెట్టుపల్లి గోపాల్ దన్నూరి రమేష్ అట్టం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి రాజేందర్ రెడ్డి అమ్మవారి ఆలయానికి లక్ష రూపాయల విరాళం అందజేత..



**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ లోని నువ్వుల బండ శ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి నాగోల్ వాస్తవ్యులు పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ యజమాని కీర్తిశేషులు పోచంపల్లి ముత్యంరెడ్డి వారి కుమారుడు పోచంపల్లి రాజేందర్ రెడ్డి అమ్మవారి ఆలయానికి 100000/లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగాపోచంపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,
నా వంతుగా అమ్మవారికి సహకారం చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని ఇలాంటి అవకాశాలు రావడం కూడా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో నువ్వులబండ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ రాగిరి మురళి మోహన్ గౌడ్,రాజేష్ గౌడ్,చిన్న గౌడ్ పాల్గొన్నారు.

# అల్కాపురి కాలనీలో ఘనంగా ఈస్బీ 'టెక్స్‌టైల్స్' ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి





**ప్రజావినికిడి,(కొత్తపేట):**
ఆదివారం రోజు మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ అల్కాపురి కాలనీ లోని శ్రీనివాస నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఈస్బీ టెక్స్‌టైల్స్ నూతన షోరూమ్ ను జ్యోతి ప్రజ్వలన చేసి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకే అందించాలని నిర్వాహకులకు సూచించారు.
స్థానిక యువత వ్యాపార రంగంలో రాణించడం అభినందనీయమని,శ్రీనివాస్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కొత్త వ్యాపార సంస్థల ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత,ముప్పిడి లింగస్వామి గౌడ్,యాదవ రెడ్డి, జగని రమేష్, పగడాల శ్రీశైలం,పెద్దవూర సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలోనే శాశ్వత లోకాలకు..

- వాళ్ల స్వగృహంలోని యమదూత..
- వారి పాలిట ద్విచక్ర వాహనమే యమ పాశం..
- మోటార్ బైక్ నుంచి వచ్చిన విషవాయువు పీల్చి ఒకే కుటుంబానికి చెందిన తాత, మనువడు మనవరాలు తిరిగిరాని లోకాలకు..
- ఈ ఘటన విషాదకరం..
- చిన్నారుల మృతి ఎంతో కలచివేసింది..
- శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..



**ఏపీ మార్చి, 15 ప్రజావినికిడి**

ద్విచక్ర వాహనం నుండి వెలువడే కార్బన్ మోనాక్సైడ్ పీల్చి ఊపిరాడక ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందిన ఘటన పలువురిని కలిచి వేసింది. ఈ విషాదకర ఘటన అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు (కవల పిల్లలు) చరిత (8), చందన (8), మనవడు కార్తీక్ (15) వాళ్ల తాత రామచంద్రయ్య (75) నలుగురు తిరిగిరాని శాశ్వత లోకాలకు చేరుకున్నారు. పనికెళ్లాలని మిద్దెపై పడుకున్న భార్యాభర్తలు మురళీ, రేవతి కిందికొచ్చి చూడగా గదంతా పొగతో నిండుండి నలుగురు విగత జీవులుగా పడున్నారు. ఈ ఘటన చూసిన వాళ్లు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు పరుగున వచ్చి చూశారు. అప్పటికే వీళ్ల మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. ఈ ఘటన చూసిన స్థానికులు ప్రతి ఒక్కరు కంటతడి పెట్టారు. నలుగురు ప్రాణాలను బలితీసుకున్న కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్ ఎంత ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి గుర్తు చేసిందని స్థానికులు చేబుతున్నారు.

స్థానికులు వెల్లడించిన కథనం మేరకు మురళీ కి చెందిన ద్విచక్ర వాహనాన్ని మరమ్మత్తుల కోసం మెకానిక్ వద్ద వదిలాడు. బండి బాగు చేసిన మెకానిక్ బోర్ కొత్తదని రాత్రంతా వాహనాన్ని ఆన్ చేసి పెట్టాలని సూచించాడు. దాంతో ఆ వ్యక్తి బండిని స్టార్ట్ చేసి ఉంచి ఇంటి గడియ వేశాడు. కిటికీలు లేని చిన్న గదిలో బైక్ నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ పొగ నెమ్మదిగా గదంతా కమ్ముకుంది. అదే ఇంట్లో నిద్రపోతున్న నలుగురు ఆ విషవాయువును పీల్చి విగత జీవులయ్యారు. ఈ విషయాన్ని ఆదివారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వాహన మెకానిక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషను ఘటన స్థలానికి పంపి వివరాలను సేకరించారు. ఆ ఘటన చూసిన అలీమ్ భాషా సైతం కన్నీటి పర్యంతమయ్యారు. తన్నుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకున్న ఆగలేదు. వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తల్లితండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారుల తల్లి రోదించి స్పృహ కోల్పోవడం చూసి స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఆపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తీవ్ర దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన నలుగురికి సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే ముగ్గురు పిల్లలు శాశ్వతంగా దూరమవ్వడం బాధాకరమైన విషయమని నిజ నిజాలు రాబట్టి ఆపై చర్యలు తీసుకోవాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీస్ శాఖను కోరారు.

# రాష్ట్రంలో మళ్లీ వర్షాలు...వాతావరణ శాఖ అలర్ట్

## ఐదు రోజులు కురిసే అవకాశం వెల్లడించిన వాతావరణ శాఖ



హైదరాబాద్ : మార్చి ఆరంభంలోనే ఎండలతో అల్లాడిపోయిన ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనం కలిగించే అలర్ట్ ఇచ్చింది. రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో సుమారు 40 నుంచి -50 మి.మీ మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో వీచే బలమైన గాలులు, భీకరమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ద్రోణి ప్రభావం ఆగ్నేయ, తూర్పు దిశల నుంచి వీస్తున్న తేమ గాలులతో వర్షాలు కురిసే అవకాశాముందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై చల్లని గాలులు వీస్తుందని, దీంతో మండే ఎండలతో సతమతమవుతున్న జనాలకు కొంత మేర ఉపశమనం లభించనుందని వివరించింది. ఈదురు గాలులు బలంగా వీచే అవకాశం ఉందని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం సూచించింది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మాల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# డ్రగ్స్ ఘటనపై పారదర్శక విచారణ జరపాలి

## -అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు డ్రగ్ టెస్ట్ చేయించుకుందాం
## -బిఆర్ఎస్ ఎంఎల్సి దాసోజు శ్రవణ్




హైదరాబాద్ :**మార్చి, 15 ప్రజావినికిడి**

మొయినాబాద్‌లోని మాజీ ఎంఎల్ఏ రోహిత్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ ఘటనపై పూర్తి స్థాయిలో పారదర్శక విచారణ జరపాలని బిఆర్ఎస్ ఎంఎల్సి దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఎవరు ఉన్నా, వారు ఏ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి పెద్దవారైనా చట్టం ముందు సమానంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. శనివారం రాత్రి జరిగిన విందులో టిడిపి ఎంపీ మహేష్ యాదవ్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులు పాల్గొన్నారని సమాచారం ఉందని, ఆ ఫార్మ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికాయని పోలీసులు చెబుతున్న నేపథ్యంలో నిజానిజాలను పూర్తిగా వెలికితీయాలని అన్నారు. ఈ ఘటనను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ సోషల్ మీడియా కెటిఆర్‌పై కావాలని బురద జల్లుతోందని మండిపడ్డారు. పిసిసి అధ్యక్షుడు, రేవంత్ రెడ్డి సహవాస దోషంతో కెటిఆర్‌పై అనవసర విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పిసిసి అధ్యక్షుడిగా తన హోదాకు తగ్గట్టు వ్యవహరించకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మొయినాబాద్ ఫార్మ్‌హౌస్ ఘటనకు కెటిఆర్‌ను లింకు పెట్టడం అంటే మోకాలికి బోడి గుండు కు సంబంధం అంటగట్టినట్లేనని వ్యాఖ్యానించారు. డ్రగ్స్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు ఉందా..? అని ప్రశ్నించారు. చెర్లపల్లిలో రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను ముంబై పోలీసులు పట్టుకున్న ఘటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ముంబై పోలీసులు వచ్చే వరకు రాష్ట్రంలోని ఈగల్ పోలీసులు ఏమి చేస్తున్నారని నిలదీశారు. ఇది సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా..? అని ప్రశ్నించారు. డ్రగ్స్ అంశంపై ఎవరైనా అనుమానాలు వ్యక్తం చేస్తే, డ్రగ్స్ టెస్ట్‌కు బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం కాగానే అసెంబ్లీ ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అన్ని పార్టీల ఎంఎల్ఏలు, ఎంఎల్సిలువరుసగా నిలబడి డ్రగ్ టెస్ట్ చేయించుకుందామని దాసోజు శ్రవణ్ సవాల్ విసిరారు. దీనికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధమా..? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నారని



# సరూర్నగర్ వి ఎం హోమ్ మజీద్ లో రంజాన్ తోఫాల పంపిణీ

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని సరూర్నగర్ వి ఎం హోమ్ మజీద్ అధ్యక్షులు మహమ్మద్ జైనాలోద్దీన్ అన్నారు. ఆదివారం రంజాన్ పండుగ సందర్భంగా సరూర్నగర్ వి ఎం హోమ్ మజీద్ ఈ మోత్య నిజామత్ జంగ్ లో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు మహమ్మద్ జైనాలోద్దీన్ రంజాన్ తోఫాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లు మహమ్మద్ ఇస్తియక్ గుల్షాని, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ సమీ ఉద్దీన్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ కాజా మొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ లు అల్తాఫుద్దీన్, మహమ్మద్ జియావుద్దీన్ ఉబైద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ రఫీ, మహమ్మద్ అజార్ అహ్మద్,జకార్ హుస్సేన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన లారీ

## ముగ్గురు మృతి.. ఐదుగురికి తీవ్ర గాయాలు




**చింతపల్లి/నాంపల్లి,మార్చి, 15 ప్రజావినికిడి**

: నిలిపి ఉంచిన ఆటోను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ సహా ముగ్గురు మృతిచెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషా ద ఘటన ఆదివారం నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం వస్రాంతండా సమీపంలో జరిగింది. చింతపల్లి మండలం కొర్రమాన్సింగ్ తండాకు చెంది న కొర్రా బద్యానాయక్(57) 20 ఏళ్లుగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం కొండమల్లేపలిలో సంత ఉండడంతో 12 మంది ప్రయాణికులను ఎక్కించుకుని బయలుదేరాడు. మార్గమధ్యలో వస్రాంతండా వద్ద ప్రయాణికులను దించుతుండగా, హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఆటోను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బద్యానాయక్, ఏపీలోని బాపట్లకు చెందిన బండారు ఇసాక్(55), బిహార్‌కు చెందిన సంతోష్ ఖలీఫా(40) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురి (రమావత్ అంబాలి, అంబో తు జంకు, వడ్త్యా అచ్చాలి, రమావత్ నల్ల, కొర్ర సరోజ) పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మరో ఐదుగురికి దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. కాగా, ఈ ప్రమాదంలో చనిపోయిన బిహార్‌కు చెందిన సంతోష్ ఖలీఫా, బాపట్లకు చెందిన ఇసాక్ ఇద్దరూ వలస కూలీలు. వీరు చింతపల్లి మండలం నర్సర్లపల్లిలోని ఓ కోళ్లఫాంలో పని చేస్తున్నారు.

# ఉప్పల్ లో ప్లే గ్రౌండ్‌లో ఘర్షణ

## - మెయిన్ రోడ్డుపై కానిస్టేబుల్ హత్య

**ఉప్పల్: మార్చి, 15 ప్రజావినికిడి**




ఉప్పల్ పరిధిలోని చిల్కానగర్ రోడ్డులో ఆదర్శనగర్ సాయిబాబా గుడి వద్ద ఆదివారం సాయంత్రం దారుణ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్‌ను గుర్తు తెలియని దుండగులు కత్తులతో పొడిచి హత్య చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారండ చెంగిచర్ల ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న సుధీర్ రెడ్డి (35) హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ విభాగంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం సాయంత్రం చిల్కానగర్ రోడ్డులోని ఆదర్శనగర్ ప్లే గ్రౌండ్ వద్ద కొంతమంది యువకులతో ఘర్షణకు దిగినట్లు తెలుస్తోందిఘర్షణ అనంతరం దుండగులు సుధీర్ రెడ్డిని వెంబడిస్తూ మెయిన్ రోడ్డువరకు వచ్చి కత్తులతో దాడి చేసినట్లు సమాచారం. పలుమార్లు కత్తులతో పొడవడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు తెలిసింది. ఘటన అనంతరం నిందితులు బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యారు. పబ్లిక్ చూస్తుండగానే ఈ దాడి జరగడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలు భయంతో పరుగులు తీశారు. కొంతసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కాగా ఈ ఘటనకు సంబంధించి మృతుడు సుధీర్ రెడ్డి స్నేహితుడైన సంతోష్ నాయక్ అనే వ్యక్తి పేరు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. చిల్కానగర్ ప్రాంతానికి పిలిపించి హత్య చేసినట్లు తెలుస్తోంది. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శరవేగంగా విశాఖ-భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్డు

### విశాఖ పర్యటనలో మంత్రి నారాయణ వెల్లడి

విశాఖపట్నం,**మార్చి, 15 ప్రజావినికిడి** విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటికే 54 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని అన్నారు. భూ యజమానులతో మాట్లాడి ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్‌తో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. సీతమ్మధారలోని మురికివాడను పరిశీలించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని కలిపే మాస్టర్‌ఎ÷-లాన్ రోడ్లు, నేరెళ్లవలస నుంచి కొత్తవలస, బోయపాలెం, కాపులుప్పాడ రోడ్డు, భీమిలి నుంచి దొరతోట జంక్షన్‌కు వెళ్లే రోడ్డును పరిశీలించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభం నాటికి మాస్టర్ ఎ÷-లాన్ రోడ్లు పూర్తి చేస్తామని నారాయణ అన్నారు. ‘ సీతమ్మధార ప్రైవేట్ స్థలంలోని మురికివాడ వాసులను ఆదుకుంటాం. సుమారు 200 కుటుంబాలు ఇళ్లు, షెడ్లు వేసుకొని ఉంటున్నాయి. సీతమ్మధార ఏఎస్‌ఆర్ నగర్‌లోని మురికివాడను ఆధునికీకరిస్తాం‘ అని మంత్రి నారాయణ తెలిపారు.

----------

## నిడదవోలులో పలు అభివృద్ధి కార్యక్రమాలు: మంత్రి

కాకినాడ,**మార్చి, 15 ప్రజావినికిడి** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పట్టణంలో రూ.90.41 లక్షల నిధులతో 6, 13, 16, 23వ వార్డుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ పట్టణాన్ని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం కారణంగా ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కృష్ణవేణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

----------

## ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం

రాజంపేట,**మార్చి, 15 ప్రజావినికిడి** ):ప్రజలకు సురక్షితమైన, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాజంపేట నియోజకవర్గం తెదేపా బాధ్యుడు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఒంటిమిట్టలో శనివారం దర్జిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రజలకు, విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ ప్రయాణికులకు ఇక నుంచి రవాణా కష్టాలు తగ్గుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకుముందు కొత్తపల్లె, దర్జిపల్లె గొల్లపల్లె, పెన్నపేరూరు, నరసన్న గారి పల్లె గ్రామ ప్రజలు నూతన బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

--------------------

## వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

### నైజీరియన్‌ను గుర్తించి తిప్పిపంపిన పోలీసులు

హైదరాబాద్,వ**మార్చి, 15 ప్రజావినికిడి** : నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో అక్రమంగా నివాసం ఉంటున్న నైజీరియన్ జాతీయుడిని ఈగల్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యక్తిని విక్టరీ పుయామగన్ (34) అలియాస్ కెన్నీగా గుర్తించిన అధికారులు ఎనిమిదేళ్లుగా భారతదేశంలో ఎటువంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా నివసిస్తున్నట్లు నిర్ధారించారు. నిందితుడిని అనుమతులతో స్వదేశానికి డిపోర్ట్ చేశారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. విక్టరీ అపుయామగన్ 2018లో ఘనా నకిలీ పాస్‌పోర్ట్ సాయంతో భారత్‌లోకి ప్రవేశించాడు. మెడికల్ అటెండెంట్ వీసాపై తొలుత ఢిల్లీకి చేరుకున్న కెన్నీ.. ఆ తర్వాత పంజాబ్‌కు వెళ్లి అక్కడ కొంత కాలం జిమ్ ట్రైనర్‌గా పనిచేశాడు. అయితే, తన వీసా గడువు ముగిసినప్పటికీ అధికారులకు దొరక్కుండా అక్రమంగా దేశంలో ఉండిపోయాడు. 2025లో సినిమాల్లో నటించాలనే కోరికతో హైదరాబాద్ కు చేరుకున్న కెన్నీ.. ఇక్కడ జూనియర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నాలు మొదలుపెట్టాడు. తన శారీరక దారుఢ్యంతో ఇప్పటివరకూ సుమారు 5 సినిమాల్లో చిన్న పాత్రలు దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన హిందీ మూవీ 'టస్కరి'లో నటించిన కెన్నీ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తెలుగు మూవీ 'వారణాసి'లోనూ నటిస్తున్నాడు. వీసా గడువు ముగిసినా, నకిలీ పత్రాలతో చలామని అవుతున్నాడన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ కొండాపూర్‌లో నిఘా పెట్టి అతడిని అదుపులోకి తీసుకుంది. సరైన అనుమతి పత్రాలు లేకపోవడం, నకిలీ పాస్‌పోర్ట్ వినియోగించినందుకు గాను అతడిని అరెస్ట్ చేసి నిబంధనల ప్రకారం స్వదేశానికి పంపించివేశారు.

----------

## పెండింగ్ ప్రాజెక్ట్‌ల కోసం పోరాటం

### మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



నాగర్ కర్నూల్,**మార్చి, 15 ప్రజావినికిడి** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే ప్రాజెక్టు ప్రాంతాల వద్ద పోరాటం చేస్తానని మాజీ మంత్రి డా. నాగం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో పెండింగ్‌లో ఉన్న 3 కిలోమీటర్ల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు తాగునీరు, సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వయస్సును లెక్కచేయకుండా పోరాటాలు చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో విద్యుత్ సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఎత్తిపోతల పథకంలో ఐదు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని , రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం కాదు, రైతుల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని స్పష్టం చేశారు.

## గవర్నర్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భేటీ



**హైదరాబాద్,మార్చి, 15 ప్రజావినికిడి**
కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో భేటీ అయ్యారు. ఆదివారం లోక్‌భవన్‌లో కిషన్‌రెడ్డి.. గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్లాకు కిషన్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తెలంగాణలో 5008 అంగన్‌వాడీలను ‘సక్షం’లో భాగంగా ఆధునికీకరించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు కేంద్రం రూ.30.04 కోట్లు కేటాయించినట్లు ఆదివారం ఎక్స్‌లో పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 948 కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు

## 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి



**హైదరాబాద్, మార్చి, 15 ప్రజావినికిడి**
అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ సర్కారు వైఫల్యంపై చర్చకు పట్టుబట్టాలని బీజేఎల్పీ సమావేశం నిర్ణయించింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయనున్నది. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపైనా చర్చించాలని కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన బీజేఎల్పీ సమావేశం అభిప్రాయపడింది. సమావేశానికి హాజరైన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మండలిలో బీజేపీ నేత ఎ.వి.ఎన్.రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

## గ్యాస్ సంక్షోభంపై కేంద్రం వర్సెస్ రాష్ట్రాలు..

## నిప్పు రాజేసిన సిలిండర్ కొరత!



**మార్చి, 15 ప్రజావినికిడి**
వంటగదిలో ఘుమఘుమలాడాల్సిన గ్యాస్ పొయ్యిలు ఇప్పుడు రాజకీయ సెగలను వెదజల్లుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా చమురు రవాణా అస్తవ్యస్తం కావడం భారత్‌లో గ్యాస్ సంక్షోభానికి దారితీసింది. అయితే, ఈ ఇబ్బందులకు కేంద్రం బాధ్యత వహించాలని రాష్ట్రాలు, రాష్ట్రాల పట్టించుకోలేని తనం వల్లే ఈ పరిస్థితి అని కేంద్రం పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ కొరత లేదని భరోసా ఇస్తున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం సామాన్యుడికి సిలిండర్ అందడం ఒక ప్రహసనంగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి వేర్వేరు వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. ౘాశ్రీంశీ ౯ అపోహలే అతిపెద్ద శత్రువు! కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ గ్యాస్ కొరతపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో సిలిండర్ల కొరత లేదని, కేవలం యుద్ధం వస్తుందనే భయంతో ప్రజలు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో బుక్ చేసుకోవడం వల్లే ఈ తాత్కాలిక షాటేజీ కనిపిస్తోందని స్పష్టం చేశారు. ‘గ్యాస్ సరఫరాలో అక్రమాలకు పాల్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్రాలదే’ అని ఆయన చురకలు అంటించారు. అంటే, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని కేంద్రం పరోక్షంగా నిలదీస్తోంది. పొన్నం ప్రభాకర్ ఆగ్రహం! తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్రంపై నిప్పులు చెరిగారు. కేంద్రం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతన లేదని విమర్శించారు. తెలంగాణకు గ్యాస్ కోటాను పెంచాలని, సరఫరాలో ఉన్న అడ్డంకులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలపై కూడా కేంద్రాన్ని నిలదీస్తూ, సామాన్యుడిపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీని పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. . ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా వ్యూహాత్మకంగా ఎదుర్కొంటోంది. తమ రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. వదంతులను నమ్మి ప్రజలు కంగారు పడవద్దని, ప్రతి ఒక్కరికీ రెండు రోజుల్లోనే సిలిండర్ డెలివరీ చేసేలా ఏర్పాట్లు చేశామని స్పష్టం చేసింది. పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఎల్‌ఓసీఎల్ ( ×ూజూ), హెచ్ పీసీఎల్ (ూజూ), బీపీసీఎల్ (ధీూజూ) డైరెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. అత్యవసర రంగాలకు (ఆసుపత్రులు, ముఖ్యమైన సంస్థలు) మొదటి ప్రాధాన్యతిస్తూ, గృహ అవసరాలకు ధోకా లేకుండా చూడాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ౘాశ్రీంశీ =ఘుం - ‘పానిక్ యుథనేషియా’ అంటే ఏమిటి? సుప్రీంకోర్టు అనుమతిపై చర్చ ఇరు వైపులా పెరుగుతున్న మంటలు! రాజకీయంగా విమర్శలు ఎలా ఉన్నా, వాస్తవానికి గ్యాస్ ధరలు, సరఫరాలో ఉన్న షరతులు రాష్ట్రాలకు తలనొప్పిగా మారాయి. కేంద్రం సరఫరా పెంచాలని రాష్ట్రాలు కోరుతుంటే, నిల్వలను సక్రమంగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తోంది. మధ్యలో సామాన్య ప్రజలు మాత్రం బుకింగ్స్ పెండింగ్‌లో ఉండడం చూసి ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద అక్రమ నిల్వలు పెరగడం, కమర్షియల్ సిలిండర్ల కోసం డొమెస్టిక్ గ్యాస్ ను వాడటం వంటివి ఈ సంక్షోభాన్ని మరింత పెంచుతున్నాయి. వంట గ్యాస్ అనేది రాజకీయం చేసే వస్తువు కాదు.. అది ప్రతి ఇంటి అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలు పక్కన పెట్టి, సమన్వయంతో పని చేయాల్సిన సమయం ఇది. అక్రమ రవాణాను అడ్డుకోవడానికి రాష్ట్రాలు కఠినంగా వ్యవహరించాలి, అదే సమయంలో సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా కేంద్రం చూడాలి. ప్రజలు కూడా అనవసరంగా భయపడి భారీగా బుకింగ్స్ చేయకుండా, తమ అవసరానికి తగ్గట్టుగా వ్యవహరిస్తే ఈ కృత్రిమ కొరతను అధిగమించవచ్చు. మరి ఈ గ్యాస్ మంటలు ఎప్పుడు చల్లారుతాయో వేచి చూడాలి!

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?

## : టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్

**హైదరాబాద్,మార్చి, 15 ప్రజావినికిడి**
‘ఈగల్ టీమ్ దాడిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఆయనతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కొకైన్ తీసుకుంటూ పట్టుబడినందుకు తలదించుకోవాల్సిన ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. తిరిగి కాంగ్రెస్‌పైనే అభాండాలు వేస్తున్నాడు. రేపట్నుంచి అసెంబ్లీ సమావేశాలున్నాయి. శాసనసభ, మండలి సభ్యులం అందరమూ అసెంబ్లీ సాక్షిగా డ్రగ్స్ టెస్టు చేసుకుందామా?’ అంటూ కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ సవాల్ విసిరారు. కేటీఆర్ బ్యాచ్ డ్రగ్స్‌కు అలవాటై అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. అందుకే గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి



విసిరినట్లుగానే తానూ కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నానని చెప్పారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో డ్రగ్స్ సరఫరా యథేచ్ఛగా జరిగి యువతరం పాడైందన్నారు. తనలాంటి వారు కొడుకుల్ని జాగ్రత్తగా చూసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెరిగిపోయిన డ్రగ్ కల్చర్‌కు అడ్డుకట్ట వేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను వేసిందన్నారు. ఈ క్రమంలోనే ఈగల్ టీమ్ దాడుల్లో రోహిత్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు దొరికారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అయిన అలవాటును రోహిత్‌రెడ్డి మానుకోలేకపోతున్నాడని మండిపడ్డారు.

# 10 రోజులు చక్కెర మానేస్తే మీ శరీరంలో జరిగే అద్భుతాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు!




చక్కర ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రమాదమేనని వైద్య నిపుణులు పదేపదే చెబుతుంటారు. అయితే మీరు ఒక్క పది రోజులు షుగర్ తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో జరిగే అద్భుతాను చూసి మారే ఆశ్చర్యపోతారు. శరీరంలో జరిగే అద్భుతాలు ఏంటో తెలుసుకుందాం.చక్కెర అనేక వ్యాధులకు కారణమవుతుంది. శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది. అందుకే చాలా మంది చక్కెరను వదులుకోవాలని సలహా ఇస్తారు. వరుసగా పది రోజులు చక్కెర తినకపోతే మీ శరీరంలో ఏం జరుగుతుందో చూద్దాం.చక్కెర అనేక వ్యాధులకు కారణమవుతుంది. శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరానికి నష్టం జరుగుతుంది. అందుకే చాలా మంది చక్కెరను వదులుకోవాలని సలహా ఇస్తారు. వరుసగా పది రోజులు చక్కెర తినకపోతే మీ శరీరంలో ఏం జరుగుతుందో చూద్దార.గా పది రోజులు మీ ఆహారం నుండి చక్కెరను తొలగిస్తే మీ శరీరంలో అనేక మార్పులను మీరు గమనించవచ్చు. చక్కెర తినడం వల్ల మెదడులో డోపమైన్ విడుదల అవుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మొదట్లో మీరు ఉత్సాహంగా అనిపించవచ్చు.మీరు వరుసగా పది రోజులు మీ ఆహారం నుండి చక్కెరను తొలగిస్తే మీ శరీరంలో అనేక మార్పులను మీరు గమనించవచ్చు. చక్కెర తినడం వల్ల మెదడులో డోపమైన్ విడుదల అవుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మొదట్లో మీరు ఉత్సాహంగా అనిపించవచ్చు. కానీ మీరు చక్కెర లేని ఆహారాన్ని తినడం అలవాటు చేసుకున్న తర్వాత, మీ శరీరంపై అనేక సానుకూల ప్రభావాలను చూడటం ప్రారంభిస్తారు. మీరు చక్కెరను వదులుకుంటే, మీరు మరింత తాజాగా ఉంటారు. మీ చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది.కానీ మీరు చక్కెర లేని ఆహారాన్ని తినడం అలవాటు చేసుకున్న తర్వాత, మీ శరీరంపై అనేక సానుకూల ప్రభావాలను చూడటం ప్రారంభిస్తారు. మీరు చక్కెరను వదులుకుంటే, మీరు మరింత తాజాగా ఉంటారు. మీ చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది చక్కెరను తగ్గించడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది. రోజంతా ఉత్సాహంగా అనిపిస్తుంది. దీనితో పాటు ఒకటి నుండి రెండు కిలోల బరువు తగ్గుతుంది. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.చక్కెరను తగ్గించడం వల్ల ఉబ్బరం తగ్గుతుంది. రోజంతా ఉత్సాహంగా అనిపిస్తుంది. దీనితో పాటు ఒకటి నుండి రెండు కిలోల బరువు తగ్గుతుంది. చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందుకే చక్కెరను మానేయాలని వైద్య నిపుణులు పదేపదే సూచిస్తుంటారు. (నోట్- ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)అందుకే చక్కెరను మానేయాలని వైద్య నిపుణులు పదేపదే సూచిస్తుంటారు. (నోట్- ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# యెజ్డీ రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్




ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన "రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?"లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది.యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడించనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్?ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో "ఇ్ర‌ఙ‌ం ఙంత్' ఖ , ఉ్'ం ఖ ంఙుస్త్రఅ" అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే "" అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది.దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ' ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్? యాక్సెసరీలను స్టాండర్డ్?గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు.2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్?లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్డ్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండిల్‌బార్లు, ాజుణ హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే కొత్త ఇండికేటర్లు ఉన్నాయి.ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండిల్‌బార్‌లలో ఖూదీ టైప్-ూా, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ ాదీూతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్‌లతో అల్లాయ్ వీల్స్ అందించారు.2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఎఎ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎష్ట్రజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్?ను అప్‌గ్రేడ్ చేసింది.హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే



వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.

**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్థ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్థం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్థుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాథుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళు ్తంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్థిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే నినాదాలు యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# రానున్న దశకం విమానయానానిదే - శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాండ్




వైమానిక రంగం క్రమంగా అభివృద్ధి చెందుతోంది. ప్రయాణికుల సంఖ్య పెరుగుతండటంతో ఆ మేరకు విమానాలను సమకూర్చుకునేలా పలు విమానయాన సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. విమానాల సంఖ్యకు తగిన విధంగా పైలెట్?లు, సిబ్బందితో పాటు విమానాల విడిభాగాలు రూపొందించే సంస్థలు, మరమ్మతు - నిర్వహణ చేపట్టే రంగాలకు డిమాండ్ ఏర్పడుతోంది. ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.విమాన ప్రయాణం వైపు మొగ్గు : విమాన ప్రయాణానికి డిమాండ్ భారీగా ఉంది. తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చనే ఉద్దేశంతో చాలా మంది విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాలతో పాటు పర్యాటకుల్లో కొంత మంది విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపుతున్నారు. బస్సు, రైలు టికెట్లతో పోలిస్తే విమాన టికెట్ ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రయాణ సమయం ఎక్కువగా ఆదా అవుతుండటమే దీనికి కారణం. దేశంలోని ఎక్కడి నుంచి ఇంకెక్కడికైనా గరిష్టంగా రెండు గంటల సమయమే పడుతుంది.

రానున్న దశకం విమానయానానిదే – శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాంప్రపంచంలో భారత్?కు మూడో స్థానం : గతంతో పోలిస్తే విమాన ప్రయాణికుల సంఖ్య పెరిగింది. విమానయాన సంస్థలు సైతం టికెట్ ధరలను మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రస్తుతం దేశీయ ప్రయాణికుల సంఖ్య పరంగా ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో ఉంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని విమానయాన సంస్థలు సైతం ఆ మేరకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. విమాన సర్వీసుల సంఖ్య పెంచడంతో పాటు కొత్త విమానాలను కొనుగోలు చేస్తున్నాయి. కేంద్రం సైతం ఈ మేరకు విమానాశ్రయాల సంఖ్య పెంచుతూ వస్తోంది. ఉడాన్ పథకంలో భాగంగా విమానాశ్రయాలను 74 నుంచి 164కు పెంచింది.కొత్తగా మరికొన్ని విమానాశ్రయాలు : వైమానిక రంగం వల్ల హైదరాబాద్?కు లాభం చేకూరనుంది. ఇప్పటికే ఇక్కడ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. కొత్తగా వరంగల్ మామునూర్?లో విమానాశ్రయ కేంద్రానికి కేంద్రం అనుమతి ఇవ్వడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెంలోనూ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. హైదరాబాద్, బెంగళూర్ జాతీయ రహదారి మధ్యలో భూత్పూర్ - అడ్డాకుల మధ్య విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. కేవలం విమానాశ్రాయాలే కాకుండా విమానాల మరమ్మతు నిర్వహణ కేంద్రాలకు డిమాండ్ ఉంది. దీంతో అంతర్జాతీయ సంస్థ అయిన సాఫ్రన్ ఇప్పటికే శంషాబాద్?లో మరమ్మతు, నిర్వహణ, ఓవర్ హాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

"భారతీయ కంపెనీలకు ప్రపంచ వాణిజ్యరంగంలో మంచి అవకాశం వచ్చింది. దీనితో పాటు విదేశీ కంపెనీలకు సైతం భారత్?లో తమ కంపెనీలను నెలకొల్పేందుకు మంచి అవకాశం ఏర్పడింది. రానున్న దశాబ్దకాలం విమానయాన రంగానికి భారీ అవకాశాలు రానున్నాయి. ఇక్కడి ప్రజల్లో నైపుణ్యాలు పెరుగుతున్నాయి. విమానాయానికి తగిన విధంగా మౌళిక సదుపాయాలు మెరుగవుతున్నాయి. ఇలాంటి సమయాన్ని భారతీయ సంస్థలు వినియోగించుకోవాలి. విదేశీ విమాన రంగ సంస్థలతో భాగస్వాములు కావాలి. ఆ సంస్థల మార్కెట్ దేశంలో విస్తరించేలా చేయాలి." – జితేంద్ర గవాంకర్, శాఫ్రన్ ఇండియా సీఈఓ

పైలట్లకు కూడా భారీ డిమాండ్ : 2005లో 2.2కోట్ల మంది ప్రయాణికుల నుంచి ప్రస్తుతం 15.3కోట్ల ప్రయాణికులకు చేరుకుంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని ఎయిర్ ఇండియా, ఎయిర్ బస్, శక్తి గ్రూప్స్, పవన్ హన్స్ ఇండియా లిమిటెడ్ లాంటి కంపెనీలు కొత్త విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పైలట్లకు కూడా భారీగా డిమాండ్ ఏర్పడింది. ఇటీవల పైలట్లు, విమాన సిబ్బంది విషయంలో కేంద్రం నిబంధనలు విధించింది. పని విరామం విషయంలో రూపొందించిన నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించాలని విమానయాన సంస్థలను డీజీసీఏ ఆదేశించింది. దీనికి తోడు కొత్త విమానాలు సైతం అందుబాటులోకి వస్తుండటంతో పైలట్లకు భారీగా డిమాండ్ పెరిగింది.మరింతగా ఉపాధి అవకాశాలు : ఓ అంతర్జాతీయ సంస్థ నివేదిక ప్రకారం భారత్?కు రాబోయే 15ఏళ్లలో దాదాపు 30వేల మంది పైలెట్లు అవసరమవుతారని అంచనా. ప్రస్తుతం 10వేల మంది పైలట్లు అందుబాటులో ఉన్నారు. పైలట్ శిక్షణ పూర్తి చేసిన వాళ్లకు మంచి డిమాండ్ ఉంది. విమాన నిర్వహణ, మర్మమతు రంగంతో పాటు విమానం డోర్లు, సీట్లు తయారు చేసే కంపెనీలకు అవకాశాలు పెరుగుతాయి. ఇది వరకు విమానంలో సీట్లు, డోర్లు వంటి వస్తువులన్నీ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉండేది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనే ప్రస్తుతం డోర్లు, సీట్లను బెంగళూరు, హైదరాబాద్ కేంద్రంగా తయారవుతున్నాయి. దీనివల్ల ఇంజనీర్లు, సిబ్బందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి.మన ఎయిర్?లైన్స్? విమానాలను కొంటున్నాయి. దీంతో ఈ రంగంలో ఉపాధి పెరుగుతుంది. ఉదాహరణకు ఒక విమానాన్ని కొనుగోలు చేస్తే దానికి సరిపోయినంత మందిని ఉద్యోగంలో నియమించుకోవాల్సి ఉంటుంది. రానున్న పదేళ్లలో ఈ రంగంలో ఉపాధి భారీస్థాయిలో ఉండనుంది." – అవనీంద్ర, పైలట్దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుండటంతో మధ్యతరగతి ప్రజల ఆదాయం పెరుగుతోంది. ప్రయాణంలో సౌలభ్యం దృష్ట్యా విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తుండటంతో ఈ రంగానికి ఎంతో అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఆ మేరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి.




## ఆర్సీబీ అమ్మకంపై హాట్ టాపిక్.. 2 బిలియన్ డాలర్లకు భారీ డీల్, రేసులో కొత్త కంపెనీ!

ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు ప్రక్రియలో కొత్త అంతర్జాతీయ పెట్టుబడి దిగ్గజం రంగంలోకి దిగింది. స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఇప్పుడు ఆర్సీబీ కొనుగోలు రేసులో ముందుకొచ్చింది. వివరాల ప్రకారం ఈక్విటీ గ్రూప్ సుమారు 2 నుంచి 2.1 బిలియన్ డాలర్ల విలువతో బైండింగ్ బిడ్ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ ఆఫర్ నిజంగా సమర్పిస్తే, ఇప్పటికే అవ్రామ్ గ్లేజర్‌కు చెందిన లాన్సర్ క్యాపిటల్ ఇచ్చిన సుమారు 1.8 బిలియన్ డాలర్ల నాన్-బైండింగ్ బిడ్‌ను సులభంగా అధిగమించే అవకాశం ఉంది.ఆర్సీబీ ఫ్రాంచైజీ ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఇది ప్రపంచ ప్రముఖ మద్యం సంస్థ డయాగోకు చెందిన భారతీయ విభాగం. 2025 నవంబర్‌లో యునైటెడ్ స్పిరిట్స్ తన నాన్-కోర్ పెట్టుబడులపై వ్యూహాత్మక సమీక్ష చేపట్టింది. ఆ ప్రక్రియలో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని వాటాను విక్రయించాలని నిర్ణయించింది.ఆర్సీఎస్పీఎల్ సంస్థకు ఐపీఎల్‌లో ఆడే ఆర్సీబీ పురుషుల జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్టు కూడా ఉంది. ప్రాథమిక దశలో వచ్చిన నాన్-బైండింగ్ ఆఫర్ల తర్వాత సుమారు 9 నుంచి 10 మంది పెట్టుబడిదారులు తదుపరి దశకు ఎంపికయ్యారని సమాచారం. ఈ జాబితాలో భారతీయ పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. వారిలో అడార్ పూన్‌వాలా, రంజన్ పై వంటి ప్రముఖులు ఉన్నట్లు తెలుస్తోంది.బైండింగ్ బిడ్స్ సమర్పించేందుకు మార్చి 16 చివరి తేదీగా నిర్ణయించారు. మొత్తం అమ్మక ప్రక్రియను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఆర్సీబీ ప్రపంచ ఫ్రాంచైజీ క్రీడల్లో అత్యంత విలువైన జట్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఈ పెట్టుబడిదారుల ఆసక్తి ఐపీఎల్ వ్యాపార విలువ ఎంత పెరిగిందో స్పష్టం చేస్తోంది. ఇప్పుడు ఫ్రాంచైజీలు కేవలం క్రికెట్ జట్లు మాత్రమే కాకుండా భారీ మీడియా, బ్రాండ్ వ్యాపార విలువ కలిగిన ఆస్తులుగా మారాయి.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా కొత్త సీజన్‌లో అడుగుపెడుతోంది. జట్టుకు భారీ అభిమాన వర్గం ఉండటంతో పాటు విరాట్ కోహ్లితో ఉన్న దీర్ఘకాల అనుబంధం కూడా ఈ ఫ్రాంచైజీ విలువను మరింత పెంచుతోంది. ఈ కారణాల వల్లే ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఆర్సీబీపై పడింది. వచ్చే కొన్ని రోజుల్లో సమర్పించే బైండింగ్ బిడ్స్ ఈ భారీ డీల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## ఎల్‌పీజీ గ్యాస్ గురించి 3 రోజుల్లో ప్రభుత్వం తీసుకున్న 10 సాహసోపేతమైన నిర్ణయాలు ఇవే!




మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశమంతటా ఉంది. గత రెండు రోజులుగా ఒకే గ్యాస్ సిలిండర్ కోసం జరుగుతున్న మహాభారతాన్ని దేశం మొత్తం చూస్తోంది. హోటళ్ళు, రెస్టారెంట్లు, టీ, వడ పావ్, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసే చిన్న వ్యాపారులు, రెస్టారెంట్ యజమానులు స్తంభించిపోయారు. గ్యాస్ లేకపోవడంతో చాలా మంది తమ వ్యాపారాలను మూసివేశారు. దీనివల్ల కార్మికులలో నిరుద్యోగ సమస్య ఏర్పడింది. ఇంతలో సామాన్యుల రోజువారీ కష్టాలు మరోసారి పెరిగాయి. సిలిండర్లు బుక్ చేసుకోవడానికి వారు పనిని వదిలి ఏజెన్సీల వెలుపల పొడవైన క్యూలలో నిలబడవలసి వచ్చింది. చాలా మంది తమ ఆకలి, దాహాన్ని మరచిపోయి తమ కుటుంబాలను పోషించుకోవడానికి కష్టపడుతున్నారు. ఇంతలో బ్లాక్ మార్కెటర్లు, మోసగాళ్ళు ఈ ఆడంబరాన్ని వదిలేశారు. కానీ ఈ రకమైన కార్యకలాపాలను అరికట్టడానికి, సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి మోడీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంది. భారతదేశంలో సంక్షోభం ఎందుకు పెరిగింది?భారతదేశం తన శక్తి కోసం విదేశీ వనరులపై ఆధారపడి ఉంది. భారతదేశం సౌదీ అరేబియా, ఇరాక్, ఖతార్, యుఎఇ నుండి రోజుకు 2.5-2.7 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేస్తుంది. భారతదేశ ఎ్రా+లో 55%, 30% కూడా ఈ దేశాల నుండే వస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం హోర్ముజ్ జలసంధి ద్వారా షిప్పింగ్‌ను నిలిపివేసింది. ఇది ఎ్రా+, ఇంధన సరఫరాను ప్రభావితం చేసింది. దీని వలన ధరలు భారీగా పెరిగాయి. మార్కెట్లో గ్యాస్ కొరత ఉంది.దేశవ్యాప్తంగా ఉన్న శుద్ధి కర్మాగారాలను ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. ప్రైవేట్, ప్రభుత్వ చమురు ఉత్పత్తి సంస్థలు దేశీయ ఎ్రా+ ఉత్పత్తిని పెంచాలని కోరారు. ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. సరఫరా త్వరలోబ్లాక్ మార్కెట్‌ను నిరోధించడానికి, బ్రోకర్లపై కఠినంగా వ్యవహరించడానికి దేశవ్యాప్తంగా ఎస్మా అమలు చేసింది కేంద్రం. ఒక కఠిన చర్య  పునరుద్ధరించనున్నారు.నిల్వలను అరికట్ట డానికి, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, బుకింగ్ గడువును పెంచా రు. గ్యాస్ బుకింగ్‌ల మధ్య విరామం 21 రోజుల నుండి 25 రోజులకు పెంచింది కేంద్రం. అందుకే ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు గ్యాస్ బుక్ చేసుకోలేరు. అవసరమైన వారికి గ్యాస్ లభిస్తుంది.

## రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడొద్దు

ఐదు సార్లు టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ 2026లో ఫేవరెట్ టీమ్‌గా బరిలోకి దిగబోతోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్లతో టైటిల్ దిశగా ఎంట్రీ ఇవ్వనుంది. అయితే ఈ సీజన్‌లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించొద్దంటూ టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు.గత రెండు ఐపీఎల్ సీజన్లలో రోహిత్ ఎక్కువగా బ్యాటింగ్ కోసం మాత్రమే మైదానంలోకి వచ్చాడు. ఫీల్డింగ్ సమయంలో ఎక్కువగా డగౌట్‌లో కూర్చున్న సందర్భాలు కనిపించాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. గత ఏడాది నుంచి రోహిత్ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాడు. బరువు తగ్గి ప్రస్తుతం తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత అతని భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు వచ్చాయి. ముఖ్యంగా అతను ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ వరకు ఆడగలడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ విమర్శలకు రోహిత్ తన ప్రదర్శనతోనే సమాధానం ఇచ్చాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలతో జరిగిన వన్డే సిరీస్‌లలో అద్భుతంగా పరుగులు సాధించి విమర్శకుల నోర్లు మూయించాడు. ఈ నేపథ్యంలో రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ ఎలా ఆడతాడన్నదిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.హర్భజన్ మాట్లాడుతూ “గత రెండు సీజన్లలో రోహిత్ శర్మ ను కేవలం బ్యాటింగ్ కోసం మాత్రమే ఉపయోగించారు. కానీ అతను జట్టుకు ఇచ్చిన నాయకత్వం దృష్ట్యా అతను మైదానంలో ఉండాలి. కఠిన పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవాల్సినప్పుడు కెప్టెన్‌కు మద్దతు అవసరం ఉంటుంది. ఆ సమయంలో హార్దిక్ పాండ్యాకు రోహిత్ శర్మ సలహాలు ఎంతో ఉపయోగపడతాయి” అని జియో హాట్‌స్టార్‌లో వ్యాఖ్యానించాడు.ఇదే అభిప్రాయాన్ని మాజీ భారత ఓపెనర్ ఆకాశ్ చోప్రా కూడా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం రోహిత్ తన కెరీర్‌లో అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని, అతన్ని పూర్తిస్థాయి మ్యాచ్‌లో ఉపయోగించుకోవాలని సూచించాడు. “ఒక ఆటగాడు ఫిట్‌గా ఉంటే అతను మొత్తం మ్యాచ్ ఆడాలి. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓపెనర్‌గా ఉండే ఆటగాడు డగౌట్‌లో 20 ఓవర్లు కూర్చోవడం సరైంది కాదు” అని చోప్రా పేర్కొన్నాడు.ఇక ఐపీఎల్




2026 సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 29న మూడు సార్లు ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌జట్టుతోఆడనుంది.

## ఈ పని చేస్తేనే మీ అకౌంట్లోకి డబ్బులు తప్పనిసరి చేసిన కేంద్రం




దేశంలోని ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఊరట కలిగించేలా ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈపీఎఫ్‌వో సేవలన్నీ ఆటోమేషన్ పద్ధతిలో జరగనున్నాయి. మాన్యువల్ జోక్యం ఇక తగ్గనుంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మాన్యువల్ విధానాన్ని ఇక స్వస్తి పలకాలను, ఆటోమేషన్ పద్ధతిలో పీఎఫ్ సేవలు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం పీఎఫ్ ఖాతాదా రులందరూ తప్పనిసరిగా కేవైసీ సమర్పించాలని సూచించింది. కేవైసీ సమర్పించిన చందాదారులకు సేవలు ఆటోమేటిక్‌గా కొత్త పద్ధతిలోకే మారిపోతాయి. ఈ మేరకు అందరూ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఈపీఎఫ్‌వో ఆదేశించింది. ఆటోమేషన్ పద్ధతి అమలుకు సన్నద్ధం కావాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని యంత్రాగాన్ని ఈపీఎఫ్‌వో ఆదేశించింది.క్లెయిమ్ ఆటో సెటిల్మెంట్ఇప్పటివరకు ఈపీఎఫ్‌వో క్లెయిమ్స్ మాన్యువల్ విధానంలో జరిగేవి. ఖాతాదారుడు ఈపీఎఫ్‌వో పోర్టల్ లేదా ఉమాంగ్ యాప్‌కి వెళ్లి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోని అవసరమైన ఆధారాలు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం అధికారులు వివరాలు పరిశీలించిన సరిగ్గా ఉంటే క్లెయిమ్ ప్రాసెస్ చేసేవారు. అధికారుల పరిశీలనకు చాలా టైమ్ పట్టేది. ఇక మధ్యలో సెలవు దినాలు వస్తే అధికారులు అందుబాటులో ఉండరు గనుక క్లెయిమ్ ప్రాసెస్ ఆలస్యమయ్యేది. దీని వల్ల ఖాతాదారులకు ఆలస్యంగా నగదు అందేవి. ప్రస్తుతం ఉన్న మాన్యువల్ పేపర్ ప్రాసెస్, అధికారుల ఆమోదం లాంటివి ఇక నుంచి అవసరం లేదు. ఇక నుంచి అధికారుల పరిశీలన అవసరం లేకుండా ఆటోమేటిక్‌గా క్లెయిమ్ ప్రాసెస్ జరిగే వ్యవస్థను ఈపీఎఫ్‌వో అభివృద్ధి చేస్తోంది. ఇది జరిగితే క్లెయిమ్ వేగవంతంగా పరిష్కారం అవుతాయి.ఆధార్, బ్యాంక్ కేవైసీ తప్పనిసరి అయితే వినియోగదారులు వేగంగా ఆటోమేషన్ పద్ధతిలో క్లెయిమ్స్ పొందాలన్నా లేదా ఇతర పీఎఫ్ సేవలు వినియోగించుకోవాలన్నా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ఇందుకోసం బ్యాంక్, ఆధార్ కేవైసీ ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఖాతాదారులందూ ఈ పనిని వెంటనే పూర్తి చేయాలని సూచించింది. ఇది పూర్తి చేసినవారికి సిస్టమ్‌నే క్లెయిమ్‌ను ప్రాసెస్ చేస్తోంది. అలాగే ఈమెయిల్స్, ఎస్ఎంఎస్ వంటి అప్డేట్స్ అందుతాయి. అటు ఇనాపరేటివ్ ఖాతాలకు చెక్ పెట్టాలని ఈపీఎఫ్‌వో భావిస్తోంది. అందులో భాగంగా రూ.వెయ్యి కంటే తక్కువ నగదు కలిగిన ఇన్‌ఆపరేటివ్ ఖాతాలకు ఆటోమేటిక్‌గా క్లెయిమ్ చేయనుంది. వారి ఖాతాల్లో వీటిని జమ చేయనుంది. త్వరలో ఇవి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు.

## జింబాబ్వే బౌలర్ ముజరబానీపై పీసీబీ లీగల్ చర్యలు




జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ చర్యలకు సిద్ధమవుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చేరడమే దీనికి కారణంగా పేర్కొంది. ముజరబానీ ముందుగా ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గాయపడిన షమార్ జోసఫ్ స్థానంలో అతన్ని రీప్లేస్‌మెంట్‌గా ఎంపిక చేశారు.పాకిస్తాన్ సూపర్ లీగ్ మార్చి 26 నుంచి మే 3 వరకు జరగనుంది. అయితే ఆ టోర్నీకి ముందు ముజరబానీ ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకుని ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా ఎంపిక చేసింది. ముందుగా ఆ జట్టులో ఉన్న ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను బీసీసీఐ సూచనల మేరకు విడుదల చేసిన తర్వాత ముజరబానీని తీసుకున్నారు.ఈ నిర్ణయం పీసీబీని తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. ఇప్పటికే కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్ల అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పీసీబీ సిద్ధమవుతోంది. ఇలాంటి సంఘటన వరుసగా రెండో ఏడాది చోటు చేసుకోవడం గమనార్హం. గత సీజన్‌లో కూడా ఒక ఆటగాడు పీఎస్ఎల్ ఒప్పందాన్ని రద్దు చేసి ఐపీఎల్‌లో చేరాడు.దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్‌ను అప్పట్లో పెషావర్ జట్టు డైమండ్ పిక్‌గా ఎంపిక చేసింది. అయితే తర్వాత అతను ముంబై ఇండియన్స్ జట్టులో ఆఫర్ రావడంతో పీఎస్ఎల్ డీల్ బ్రేక్ చేసి ఐపీఎల్‌కు వచ్చాడు. దీంతో అతను పీఎస్ఎల్ నుంచి తప్పుకున్నందుకు ఒక సీజన్ నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. ఈ చర్య ద్వారా పీసీబీ ఒప్పంద ఉల్లంఘనపై కఠిన వైఖరిని చూపించింది.ఇక ముజరబానీ విషయానికి వస్తే, ఇటీవల జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో అతను అద్భుత ప్రదర్శన చేశాడు. జింబాబ్వే జట్టు సూపర్ 8 దశకు చేరుకోవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో ముజరబానీ ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా నిలిచాడు. ముఖ్యంగా ఆస్ట్రేలియాపై జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి జట్టుకువిజయంఅందించాడు.ఈ సంఘటన అంతర్జాతీయ క్రికెట్ బోర్డులుప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టీ20 లీగ్‌ల మధ్య పెరుగుతున్న పోటీని కూడా స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం వివిధ దేశాల్లో జరిగే లీగ్‌ల షెడ్యూల్స్‌తో పారితోషికం ఉన్న లీగ్‌లను ఎంచుకునే పరిస్థితి ఏర్పడుతోంది.

## స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





సినీ రంగుల ప్రపంచంలో హీరోయిన్లు ఎదుర్కొనే కష్టాల గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ మొదట్లో అవకాశాల ప్రయత్నంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదురవుతుంటాయి. అలాగే ఎంతో శ్రమించినా.. వరుస సినిమాలతో అలరించినప్పటికీ ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం రాదు. అలాగే కెరీర్ మొదట్లో చేసిన పాత్రలు తమ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.అయితే తన కెరీర్ మొదట్లో ఓ హీరోతో లిప్ లాక్ సీన్స్ చేయడంతో తన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తానూబోయే ప్రాజెక్టులలో అలాంటి సీన్స్ చేయకూడదని తన పేరెంట్స్ కండీషన్ పెట్టారని.. తాను అందుకెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ. లిప్ లాక్ సీన్స్, రొమాంటిక్ సన్నివేశాలలో నటించనని చెప్పడంతో ఎన్నో అవకాశాలు కోల్పోయానని అన్నారు. చాలా ఆఫర్స్ కోల్పోవడంతో.. చివరకు తన తల్లిదండ్రులను ఒప్పించానని.. ఆ తర్వాత సినిమాల్లో లిప్ లాక్, రొమాంటిక్ సీన్స్ చేశానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మృణాల్ ఠాకూర్. హిందీలో కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఆమె..ఆ తర్వాత హిందీలో కథానాయికగా మారింది. లవ్ సోనియా సినిమాతో నటిగా మారిన ఆమె.. తర్వాత ధమాకా, జెర్సీ వంటి కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాల్లో నటిస్తుంది.

## కొంపముంచిన లిప్ లాక్ సీన్స్.. దెబ్బకు స్టార్ హీరోయిన్ ఆశలు గల్లంతు.

## మృణాల్ ఠాకూర్




## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న దీవానా టీజర్.. చిన్న సినిమాకు ఊహించని రెస్పాన్స్..

తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది.ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.

## ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్'




ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా థియేటర్ వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్‌మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ 'అల్లు సినిమాస్' అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు. అల్లు సినిమాస్ ప్రారంభోత్సవ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ .. 'రెండేళ్లు కష్టపడి 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. 'అల్లు సినిమాస్'ను నిర్మించడానికి మూడు కారణాలున్నాయి. యూవీ వంశీ సూళ్లూరుపేటలో లగ్జరీ థియేటర్‌ను కట్టారు. ఆ థియేటర్లో సినిమాని చూడటానికి పక్క ఊర్ల నుంచి కూడా జనాలు వస్తున్నారు. అది చూసి నాకు కూడా ఓ లగ్జరీ థియేటర్ కట్టాలని అనిపించింది. మిషన్ ఇంపాజిబుల్ 6 కోసం ఓ పెద్ద పారిశ్రామికవేత్త ఐమ్యాక్స్ లార్జ్ స్క్రీన్‌లో టికెట్లు కావాలని, పిల్లలు గోల చేస్తున్నారని, కచ్చితంగా టికెట్లు కావాలని అడిగారు. ఆ టికెట్లు నేను ఆయనకు ఇవ్వడంతో చాలా సంతోషించారు. అంటే పిల్లలు కేవలం సినిమాని చూడకుండా, దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలని అనుకుంటున్నారు. ఆ ఎక్స్‌పీరియెన్స్ కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. అప్పుడు నాకు కొన్ని ఐడియాలు వచ్చాయి. లార్జ్ ఫార్మాట్, కొత్త ఎక్స్‌పీరియెన్స్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు. అలా మా 'అల్లు సినిమాస్' మొదలైంది. సింగిల్ స్క్రీన్లలో వస్తున్న ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు జనాలకు సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా మల్టీ ప్లెక్స్‌లకు వస్తున్నారు. సినిమా కంటే.. సినిమాని ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు జనాలు ఎక్కువగా టే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. డాల్బీలో సినిమా చాలా కొత్తగా కనిపిస్తుంది, వినిపిస్తుంది. డాల్బీలోకి మారిన సినిమా విజువల్ పరంగా, సౌండ్ పరంగా అద్భుతంగా ఉంటుంది. 2024లో మేం డాల్బీని సంప్రాదించాం. డాల్బీ సినిమాస్ ఇండియా ప్రతినిథి రాజ్ మాకు ఎంతో సహకరించారు. అమెరికా, జర్మనీ, ఇండియన్ టీం ఇలా అందరం కలిసి ఓ డెబ్బై సార్లు జూమ్ కాల్స్‌లో కలిసి ఉంటాం. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్ లెట్లను బయటకు కనిపించకుండా అమర్చారు. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి మీడియానే జనాల్లోకి తీసుకెళ్లాల'ని అన్నారు.

## చేసింది నాలుగు సినిమాలు అన్నీ అట్టర్ ఫ్లాప్



నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. అయితే కొందరు ఒక్క సినిమాతోనే సెన్సేషన్ కాగా.. మరికొందరు మాత్రం అనుహ్యంగా కనిపించకుండా పోయారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. తర్వాత పత్తా లేకుండా పోయింది.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది.ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.

# సినిమా అంటే నాకు ప్రాణం... అందుకే దాన్ని ఎప్పటికీ వదల్లేను: పవన్ కల్యాణ్

"నాకు తెలిసిన, నేను చూసిన హీరో ఒక్కరే.. అది అన్నయ్య చిరంజీవి గారే" అంటూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తన అన్నయ్యే తనకు స్ఫూర్తి అని పునరుద్ఘాటించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర గ్లింప్స్‌ను చూసి అభినందిస్తూ చిరంజీవి, రామ్ చరణ్ చేసిన ట్వీట్లకు ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో అంగరంగ వైభవంగా జరిగిన చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకలో పవన్ ప్రసంగించారు.



"ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చిన, నా గుండెల్లో స్థానం ఉన్న మీ అందరికీ, టీవీలో ఈ కార్యక్రమాన్ని చూస్తున్న తెలుగు ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు మీ ఆశీస్సులు అందించడానికి వచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఇందాక సుమా గారు మాట్లాడుతూ నన్ను గతకాలం నాటి హీరో అన్నట్టు మాట్లాడారు. ఈ మధ్యనే 'ఓజీ' వచ్చిందనే విషయాన్ని మీరు మర్చిపోయినట్టున్నారు. నేను రెగ్యులర్‌గా సినిమాలు చేయకపోవడం వల్ల నన్ను ఇలా వెనక్కి నెట్టడం భావ్యం కాదని బల్లగుద్ది మరీ చెబుతున్నాను. సరదాగా అంటున్నాను కానీ, సినిమా అంటే నాకు ప్రాణం. నాకు అన్నం పెట్టింది సినిమా. ఈ రోజు ప్రజలకు సేవ చేసే గుర్తింపును ఇచ్చింది కూడా సినిమానే. అందుకే సినిమాను వదల్లేను. నా నిర్మాతలు, దర్శకులు, రచయితలు బాగుండాలని కోరుకుంటాను. సినిమా కలెక్షన్ల గురించి నేను ఎప్పుడూ పట్టించుకోలేదు. నేను తెలుగు సినిమా, తమిళ సినిమా అని చూడను, భారతీయ చిత్ర పరిశ్రమగానే భావిస్తాను.

నా హీరో అంటే ఒకే ఒక్కరు... మెగాస్టార్ చిరంజీవి గారు. అలాంటి అన్నయ్య, ఈ రోజు 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్ చూసి ట్వీట్ చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే రామ్ చరణ్, 'పెద్ది' దర్శకులు బుచ్చిబాబు గారికి కూడా ధన్యవాదాలు.

ఒక సినిమాను మొదలుపెట్టేటప్పుడు అద్భుతంగా రావాలనే అందరం కోరుకుంటాం. కానీ ఆ తర్వాత ఎన్నో అడ్డంకులు, ఒడిదొడుకులు ఎదురవుతాయి. వాటన్నింటినీ దాటుకుని విజయం సాధించడం చాలా కష్టం. నేను ఒకసారి దర్శకుడిని నమ్మితే, గుడ్డిగా నమ్మేస్తాను. ఏం చేయమంటే అది చేస్తాను. హరీశ్ శంకర్ మొదట ఒక కథ చెప్పారు, కానీ అది ముందుకు వెళ్లలేదు. ఆ తర్వాత కథ మారింది, మధ్యలో కొవిడ్ వచ్చింది, నేను రాజకీయాల్లోకి వెళ్లాను. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక, నా విధులకు ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ఈ సినిమా చేశాం. రాత్రింబవళ్లు కూర్చుని కేవలం 40-45 రోజుల్లోనే మేజర్ పార్ట్ షూటింగ్ పూర్తి చేశాను. నిజంగా పక్కా ప్లానింగ్ ఉంటే, రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సినిమాలు చేయొచ్చని ఈ సినిమా నాకు భరోసా ఇచ్చింది. ఆ ఘనత దర్శకుడు హరీష్ శంకర్‌దే.

ఒక నిర్మాణ సంస్థకు వరుసగా విజయాలు రావడం కాకతాళీయం కాదు. మైత్రీ మూవీ మేకర్స్ వారు తీస్తున్న 'పుష్ప', 'జనతా గ్యారేజ్' వంటి చిత్రాల విజయాల వెనుక వారి కృషి ఎంతో ఉంది. అలాంటి సంస్థలో పనిచేసే అవకాశం వచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మీలో ఒకడు దర్శకుడు అయితే ఎలా ఉంటుందో, అలా ఉండే హరీశ్ శంకర్. తెలంగాణ నేల నుంచి వచ్చిన ఈ దర్శకుడికి హద్దుల్లేవు. 'గబ్బర్ సింగ్' సమయంలో నాకు హార్స్ రైడింగ్ రాకపోయినా, గుజరాత్‌లో గుర్రం మీద నన్ను నడిపించాడు. ఒక నటుడి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టడానికి తను పడే తపన అలాంటిది. అనవసరమైన కాంట్రవర్సీలకు వెళ్లొద్దని నేను చెబుతుంటాను. ఎందుకంటే తను ఇచ్చిపడేసే గోత్రం అయితే, నేను దెబ్బలు తీసుకునే రకం. అలాంటి వ్యక్తి మన తెలంగాణ గడ్డకు, దేశానికి భవిష్యత్తులో ఎంతగానో సేవ చేస్తాడన్న నమ్మకం నాకుంది.

ఈ సినిమాలో నటించిన శ్రీలీల గారు అద్భుతంగా నటించారు. తన పాత్ర ఇప్పటివరకు తను చేసిన అన్ని పాత్రల్లో గుర్తుండిపోతుంది. కేవలం నా మీద నమ్మకంతో కథ కూడా వినకుండా నటించడానికి వచ్చిన రాశీ ఖన్నా గారికి, అలాగే సీనియర్ నటులు కేఎస్ రవికుమార్ గారికి, పార్థిబన్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

ఈ సినిమా 'గబ్బర్ సింగ్' అంతటి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అయితే, తుది తీర్పు ఎప్పుడూ ప్రజలదే. మా వంతుగా మేమందరం మా బెస్ట్ ఎఫర్ట్ పెట్టాం. ఆంధ్రప్రదేశ్‌లో ఏ హీరో సినిమా అయినా, అది 'పుష్ప' అయినా, ఎన్టీఆర్ గారి సినిమా అయినా, 'కల్కి' అయినా... అందరి సినిమాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎవరూ దేహీ అని అడగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇది మన భారతీయ సినిమా. ఫ్యాన్ వార్స్ వదిలేసి అందరినీ గౌరవించుకుందాం.

చివరగా ఒకటి చెప్పాలనుకుంటున్నాను. మీరు లేకపోతే పవన్ కల్యాణ్ లేడు. మీకూ నాకూ మధ్య దూరం కేవలం రెండు గుండెల దూరమే. సినిమాలోని డైలాగ్‌లా "ఇచ్చిపడేసే గోత్రం, ఇరగతీసే నక్షత్రం" అని నేను చెప్పలేను. నేను చెప్పగలిగేది ఒక్కటే.. "మిమ్మల్ని ప్రేమించే గోత్రం, సేవ చేసే నక్షత్రం" నాది. ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు, మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు. ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. జై హింద్" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రసంగం ముగించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613